




www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం

10 ఆగస్టు 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## రాజమండ్రి ప్రమాద ఘటనలో గాయపడిన ప్రియాంక మృతి



- రాజమండ్రి రోడ్డు ప్రమాద బాధితురాలు, మెడికో ప్రియాంక చికిత్స పొందుతూ కన్నుమూత
- సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన వైనం
- మరణాన్ని ధ్రువీకరించిన వైద్యులు
- ప్రమాదానికి కారణమైన ఇద్దరు నిందితులు ఇప్పటికే అరెస్ట్

## హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు గల్లంతు? ఓటర్ల జాబితా సర్వేతో భారీ మార్పులు!




- హైదరాబాద్‌లో భారీగా తగ్గనున్న ఓటర్ల సంఖ్య
- సుమారు 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగింపు అంచనా
- సొంతూరిలో ఓటు హక్కుకే వలసదారుల మొగ్గు
- సనత్‌నగర్‌లో అత్యధికంగా 45శాతం ఓట్ల రద్దుకు అవకాశం

## రష్యా నుంచి భారత్‌కు రైలు మార్గం.. సరికొత్త కారిడార్‌పై భారీ ప్లాన్!

- భారత్‌తో రైల్వే కనెక్టివిటీ ఏర్పాటుకు రష్యా ప్రయత్నాలు
- హిందూ మహాసముద్రానికి ప్రత్యామ్నాయ భూమార్గంపై దృష్టి
- తుర్క్‌మెనిస్థాన్, ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్, పాక్ మీదుగా మార్గం పరిశీలన
- కీలక సముద్ర జలసంధులపై ఆధారపడటం తగ్గించుకోవడమే లక్ష్యం



# వర్షాల కోసం సాగర్‌లో వరుణయాగం

- విస్తారంగా వానలు కురవాలని ప్రభుత్వ సంకల్పం
- విజయ్‌విహార్‌లో తెల్లవారుజామున క్రతువుకు శ్రీకారం
- మధ్యాహ్నం పూర్ణాహుతిలో పాల్గొననున్న సీఎం రేవంత్‌రెడ్డి
- మంత్రులు, ప్రజాప్రతినిధుల హాజరు.. ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



నల్గొండ: రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు కళకళలాడాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం నాగార్జునసాగర్ వద్ద వరుణయాగాన్ని నిర్వహించనుంది. సాగునీటి వనరులు సమృద్ధిగా ఉండటంతోపాటు రైతులకు అనుకూల వాతావరణం నెలకొనాలనే ఉద్దేశంతో ఈ యాగ క్రతువును చేపడుతున్నారు. నాగార్జునసాగర్‌లోని విజయ్‌విహార్ ప్రాంగణంలో సోమవారం తెల్లవారుజామున 4.05 గంటలకు ఆదిపూజతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం నిర్ణీత పద్ధతిలో యాగ క్రతువు కొనసాగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖతోపాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు యాగ కార్యక్రమానికి హాజరుకానున్నారు. వరుణయాగం నేపథ్యంలో విజయ్‌విహార్ ప్రాంగణంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రముఖులు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు. భద్రత, పార్కింగ్, వాహనాల రాకపోకలు, ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి నల్గొండ కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, దేవాదాయశాఖ సిబ్బందితో కలిసి యాగ ప్రాంగణాన్ని

(మిగతా 2వ పేజీలో)

## అందరిపై అమ్మ వారి ఆశీస్సులు ఉండాలి

-మన వార్త మిర్రర్ ఎడిటర్ బద్దుల శ్రీధర్ యాదవ్



హైదరాబాద్, మన వార్త మిర్రర్ అమ్మ వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని మన వార్త మిర్రర్ ఎడిటర్ బద్దుల శ్రీధర్ యాదవ్ ఆకాంక్షించారు. ఆషాడ మాస బోనాల జాతర సందర్భంగా మల్కాజ్గిరి లోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని తన మనవరాలు అవుల నైషితారాజ్ యాదవ్ తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




## బోనాల శోభతో భాగ్యనగరం

- జంట నగరాల్లో అంగరంగ వైభవంగా ఆషాఢ బోనాలు
- లాల్‌దర్వాజ అమ్మవారికి బంగారు బోనం సమర్పణ
- పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు
- అమ్మవార్ల దర్శనానికి పోటెత్తిన భక్తజనం
- ప్రధాన ఆలయాల్లో పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రజాప్రతినిధులు
- భక్తిశ్రద్ధలతో మార్మోగిన పాతబస్తీ, సికింద్రాబాద్

# శ్రీశైలానికి 36,233 క్యూసెక్కుల ప్రవాహం

## జలాశయంలో 181.05 టీఎంసీల నీటినిల్వ

- 878.60 అడుగులకు చేరిన నీటిమట్టం
- పూర్తిస్థాయి నీటిమట్టానికి మరో ఆరు అడుగుల దూరం
- జూరాలకు తగ్గిన వరద ఉద్ధృతి
- శ్రీశైలం నుంచి వివిధ ప్రాజెక్టులకు నీటి విడుదల



# స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల మహోత్సవ వేడుక

## -తలపై బోనమెత్తి తొలకరి జల్లుల నడుమ ఉత్సాహంగా పాల్గొన్న - విద్యార్థులు, ఉపాధ్యాయులు

## -బోనాల మహోత్సవములో ముఖ్య అతిథిగా హాజరైన - కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణలో ఆషాడమాసం బోనాల మహోత్సవాన్ని రామంతపూర్ స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాల లో విద్యార్థులు, అధ్యాపకులు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినిలు పసుపు, కుంకుమ, వేప ఆకులతో అలంకరించిన "బోనం కుండలు" తలపై మోస్తూ ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించుకున్నారు. కళాశాల నుంచి ఆలయానికి డప్పు వాయిద్యాలతో శివసత్తుల పూనకాలుతో పోతరాజుల విన్యాసాలతో రామంతపూర్ వీధులు మారుమోగేలా ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యంగా బోనాలు సమర్పించుకున్నారు.

### స్ఫూర్తి మహిళ కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ

తెలంగాణ సంస్కృతికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ గొప్పతనాన్ని తెలియపరచుకోవాలని అన్నారు. బోనాలు కేవలం ఒక పూజా కార్యక్రమం కాదు ఇది తెలంగాణ జానపద సంస్కృతి, సాంప్రదాయాల "సంజీవ రూపం" అని అన్నారు. ఆషాఢ మాసంలో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పిస్తే రాష్ట్ర ప్రజల సుభిక్షానికి, ఆయురారోగ్యాలకు ప్రతీకాని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత మన సంస్కృతిని ప్రపంచానికి చాటేలా బోనాల పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ రాష్ట్ర పండుగగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు



# మాజీ కార్పొరేటర్ అనిల్ యాదవ్ ను సన్మానించిన కృపా నగర్ కాలనీవాసులు





బాలాపూర్, మన వార్త మిర్రర్

బోనాల పండుగ సందర్భంగా 60వ మీర్ పేట్ డివిజన్ శ్రీ సాయి కృపా నగర్ కాలనీలో వెలసిన శ్రీ మైసమ్మ దేవాలయంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ అమ్మవారిని దర్శించుకుని, ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. గత 7 సంవత్సరాలుగా శ్రీ మైసమ్మ దేవాలయం వద్ద జరుగుతున్న బోనాల పండుగకు గుడికి అందంగా పూల అలంకరణ చెయిస్తూ సహకరిస్తున్న మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ ను కాలనీ














వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మునగాల ప్రేమ్ కుమార్, మాజీ అధ్యక్షులు మేకల యాదగిరి, బసిగూడెం బల్వంత్ రెడ్డి, కాలని వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సుందర్ రాజు, హనుమంతరావు, మహిపాల్ రెడ్డి, లచ్చిరాంనాయక్, చారి పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం.. మరోవారం పాటు వానలే వానలు

తెలంగాణలో మరో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తుండగా.. రానున్న రోజుల్లోనూ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు..హైదరాబాద్, ఆగస్ట్ 10: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మరో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తుండగా.. రానున్న రోజుల్లోనూ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉత్తర ఒడిశా, జార్ఖండ్ ప్రాంతాలపై ఏర్పడిన అల్పపీడనం ఆదివారం నాటికి ఈశాన్య మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాలపై కేంద్రీకృతమై ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీనికి అనుబంధంగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి సుమారు 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉన్నట్లు పేర్కొంది. ఈ వాతావరణ వ్యవస్థల ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కొనసాగే పరిస్థితులు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది.పలు జిల్లాల్లో వర్షాలుఆదివారం హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. జగిత్యాల, జనగామ, కామారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, మంచిర్యాల, మెదక్, నల్లగొండ, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో తేలికపాటి వర్షాలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వర్షాల సమయంలో ప్రయాణాలు చేసేవారు వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అల్పపీడనం, ద్రోణి ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో వచ్చే వారం రోజుల పాటు వాతావరణం సాధారణంగా మేఘావృతంగా ఉండటంతో పాటు అడపాదడపా వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తోంది.తెలంగాణలో మరో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తుండగా.. రానున్న రోజుల్లోనూ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు..హైదరాబాద్, ఆగస్ట్ 10: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మరో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తుండగా.. రానున్న రోజుల్లోనూ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉత్తర ఒడిశా, జార్ఖండ్ ప్రాంతాలపై ఏర్పడిన అల్పపీడనం ఆదివారం నాటికి ఈశాన్య మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాలపై కేంద్రీకృతమై ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీనికి అనుబంధంగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి సుమారు 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉన్నట్లు పేర్కొంది. ఈ వాతావరణ వ్యవస్థల ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కొనసాగే పరిస్థితులు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది.పలు జిల్లాల్లో వర్షాలుఆదివారం హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. జగిత్యాల, జనగామ, కామారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, మంచిర్యాల, మెదక్, నల్లగొండ, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో తేలికపాటి వర్షాలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వర్షాల సమయంలో ప్రయాణాలు చేసేవారు వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అల్పపీడనం, ద్రోణి ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో వచ్చే వారం రోజుల పాటు వాతావరణం సాధారణంగా మేఘావృతంగా ఉండటంతో పాటు అడపాదడపా వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తోంది.పలు జిల్లాల్లో వర్షాలుఆదివారం హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. జగిత్యాల, జనగామ, కామారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, మంచిర్యాల, మెదక్, నల్లగొండ, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో తేలికపాటి వర్షాలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వర్షాల సమయంలో ప్రయాణాలు చేసేవారు వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అల్పపీడనం, ద్రోణి ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో వచ్చే వారం రోజుల పాటు వాతావరణం సాధారణంగా మేఘావృతంగా ఉండటంతో పాటు అడపాదడపా వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తోంది.

# కొండమల్లేపల్లి సర్పంచ్ నేను రాజు ... నేనే మంత్రి...!!!

## వార్డు మెంబర్ల మధ్య పోరు జటిలం..!!

## వార్డు సమస్యలను అడిగితే వ్యక్తిగతంగా టార్గెట్

## వార్డు మెంబర్లమే తమ ద్వారా ప్రజలు ఓట్లు వేస్తే సర్పంచ్ గా ఎన్నికైనారు

## ఒక వార్డు సభ్యుడు మూడుసార్లు మరొక వార్డు సభ్యులు రెండుసార్లు గెలిచారు.

## ప్రజలలో సంవత్సరాలుగా పనిచేస్తున్న కనీస మర్యాద లేదని ఆవేదన

కొండ మల్లేపల్లి ఆగష్టు 09 వార్త మిర్రర్:::

ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు వార్డు సభ్యులతో పాటు సర్పంచ్ లు ఎన్నుకొని గ్రామ అభివృద్ధి కోసం సమిష్టి నిర్ణయాలు తీసుకుంటూ సమస్యల పరిష్కారానికి పనిచేయాల్సినటువంటి పాలకవర్గం వ్యక్తిగత కక్ష సాధింపు ధోరణితో గ్రామపంచాయతీ అభాసుపాలవుతుంది. నల్లగొండ జిల్లాలోని మేజర్ గ్రామపంచాయతీ గా కొనసాగుతూ ఉండడంతోపాటు రాష్ట్రంలోనే అత్యధిక ఆదాయం వచ్చేటువంటి సంత కొండమల్లేపల్లి గ్రామపంచాయతీకి ఉంది ఇంతటి గ్రామపంచాయతీ చరిత్ర నేడు వార్డు సభ్యులు సర్పంచ్ తమ వార్డు సమస్యలను విన్నవించినప్పటికీ తాను స్పందించడం లేదని ఆరోపిస్తూ బహిరంగంగా పత్రికలకు ప్రెస్ మీట్ పెట్టి మరీ వివరిస్తున్నారు.వార్డు సభ్యులు ఆయా వార్డుల ప్రజలు విశ్వాసంతో ఓట్లు వేస్తే గెలుస్తారు అలాంటిది గ్రామ సర్పంచులు సైతం ప్రజలందరూ విశ్వసించి నమ్మకంతో ఓట్లు వేస్తారు అన్ని వార్డులకు రాజకీయాలకతీతంగా సేవలందించాల్సిన ప్రధమ పౌరుడు కేవలం తనకు అనుకూలంగా ఉన్నవారికి మాత్రమే తనను ప్రశ్నించే వారిని పక్కన పెట్టుకున్నారన్న వాదనలు గట్టిగా వినిపిస్తున్నాయి.

**రాష్ట్ర గ్రామపంచాయతీ యాక్టును తుంగలో తగ్గి తన సొంత ప్రయోజనాల కోసం యాక్ట్ కు వ్యతిరేకంగా నిధుల గోల్మాల్పై ప్రశ్నిస్తే వార్డు సభ్యులను సైతం పక్కన పెడుతున్నారు అన్న నిజాలు ఒక్కొక్కటిగా బయటికి రానున్నాయి.**

నల్లగొండ జిల్లాలోని కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ లో ఇటీవల ఏడు నెలల క్రిందట ఎన్నికలు జరగగా గ్రామపంచాయతీ సర్పంచ్ గా అత్యధిక మెజారిటీతో పసునూరి యుగంధర్ రెడ్డి గెలుపొందారు. గ్రామపంచాయతీలో 14 వార్డులతో మేజర్ గ్రామపంచాయతీ తోపాటు వ్యాపార కేంద్రాలు పశువుల సంత గృహ సముదాయలతో కోట్ల రూపాయల్లో గ్రామపంచాయతీకి ఆదాయ వనరుల నటువంటి గ్రామపంచాయతీ. గడచిన గత ఏడు నెలల నుండి గ్రామపంచాయతీ ప్రతి జనరల్ బాడీ సమావేశంలో సర్పంచు వార్డు సభ్యులకు అభివృద్ధి ఎజెండా విషయంలో కొంతమంది వార్డు సభ్యులు ఏకీభవించకపోవడంతో ప్రతి జనరల్ బాడీ సమావేశంలో వాడి వేడిగా జరిగి వ్యతిరేకిస్తూ బయటకు వస్తూ పత్రికలకు వెల్లవిస్తున్నారు. ఇదంతా ఒక ఎత్తైతే తాము నిధుల విషయంలో పనుల విషయంలో సర్పంచ్ను ప్రశ్నిస్తున్నామని అందుకే తమలను ఒంటరి చేస్తూ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారంటూ శనివారం కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ 9 వ వార్డు సభ్యుడు బొడిగ శంకర్ గౌడ్ ఒకటో వార్డు వార్డు సభ్యురాలు బూడిద మంజుల మల్లేష్ యాదవ్ రెండవ వార్డ్ సభ్యుడు ఎలిమినేటి సాయి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఉందని తాము కేవలం ప్రజా సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళుతున్నామని సర్పంచ్ తమను ఉద్దేశపూర్వకంగానే టార్గెట్ చేస్తూ అభివృద్ధి పనుల విషయంలో సిబ్బందికి సూచిస్తూ ఆయా వార్డులలో తనకు సమాచారం ఉంటేనే వెళ్లాలని అంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రెండవ వార్డ్ సభ్యుడు ఎలిమినేటి సాయి మాట్లాడుతూ.. ముగ్గురు వార్డు సభ్యులు మాట్లాడుతూ కొండమల్లేపల్లి గ్రామపంచాయతీకి కోట్ల రూపాయల్లో ఆదాయం ఉందని తాము వార్డులో బీచింగ్ పాగింగ్ సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గ్రామపంచాయతీ యాక్టుకు వ్యతిరేకంగా తీర్మానం



చేసి ఎస్ టి ఓ లో వేయాల్సిన నిధులను సుమారు 90 లక్షలు ప్రైవేటు అకౌంట్లో వేసి అట్టి అకౌంట్ ను సొంతంగా డ్రా చేసుకున్నాడని అది పెద్ద క్రైమ్ గా అభివర్ణిస్తున్నామని తెలిపారు .కానీ అతనికి ఉన్న పలుకుబడితో నడిపించుకుంటున్నాడని తెలిపారు.

### గ్రామ పంచాయతీ నిబంధనలను తుంగలోతికిన సర్పంచ్

గ్రామపంచాయతీ యాక్టును తుంగలో తొక్కి మేము అడుగుతే సర్పంచు తమను వ్యక్తిగతంగా మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారని అన్నారు మమ్ములను టార్గెట్ చేసిన మాకు ఇబ్బంది లేదని

### ప్రజాస్వామ్యంలో అందరూ ఒకటే అని మీరు సర్పంచిగా గెలిచారు మేము వాడు సభ్యులుగా గెలిచామని అన్నారు

సర్పంచ్ మమ్ములను ఏ విధంగా వేధిస్తున్నారో ప్రజలు చూస్తున్నారని రానున్న కాలంలో ప్రజలే తీర్పునిస్తారని అన్నారు. వ్యక్తిగత విభాగాలు లేవని వార్డులో పనులు జరిగితే మాకు సంబంధం లేదని కానీ నిర్లక్ష్య ధోరణితో ఏ చిన్న పనైనా నన్ను అడగాల్సిందేనంటున్నారని ఈ విధానం ఏ గ్రామపంచాయతీలో లేదని వార్డు సభ్యుల మైన మేము కిందిస్థాయి సిబ్బందికి తెలియచేస్తే సర్పంచు తమకు ఆదేశిస్తేనే పనులు చేపడతామని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డులో 600 మంది ఉంటారని 14 వార్డులలో 8 మంది జనాభా ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తి మాట్లాడగలుగుతారా? తమను వ్యక్తిగతంగా ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వేధిస్తున్నారని ప్రజాస్వామ్యానికి ఇది పద్ధతి కాదని ప్రజలు చూస్తున్నారని ప్రజలే అంతిమ తీర్పు నిర్ణయం తీసుకుంటారని అన్నారు .

### 9వ వార్డు సభ్యుడు బొడిగా శంకర్ గౌడ్

9వ వార్డు సభ్యుడుగా బుడిగ శంకర్ గౌడ్ రెండవ పర్యాయం ప్రజా ఆశీర్వాదంతో గెలిచానని ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి రెండవసారి గెలిపించిన వార్డు సభ్యుడుని తాను తన వార్డులో అవసరం ఉండి వాటర్ ట్యాంక్ పంపమన్న విద్యుత్తు లైట్లు వేయమన్న డ్రైనేజీ శుభ్రం చేయమన్న సర్పంచ్ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశంలో తమ వార్డుకు పనుల విషయంలో ఎందుకు చేయరని సర్పంచుని నిలదీశానని సభలోనే అందరి ముందు సర్పంచ్ నీవు ఏమి చేసుకుంటావో చేసుకో అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని అన్నారు అడిగితే సర్పంచ్ గా చెప్పాల్సినటువంటి సమాధానం ఇదేనా ఇది గ్రామపంచాయతీకి మంచిది కాదని అర్థం చేసుకుంటే బాగుంటుందని అన్నారు కేవలం తాను ప్రశ్నిస్తున్నందుకే తనను టార్గెట్ చేస్తున్నారని వేధిస్తున్నారని అన్నారు వారికి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం కోసం తాము



అన్ని విధాల వార్డు ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు శనివారం తమ వార్డుతో పాటుఒకటి రెండు తొమ్మిది వార్డులలో తమ సొంత నిధులతో విద్యుత్తు లైట్లు ఏర్పే ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు సర్పంచ్ మా మీద కక్షకట్టుకొని ఏది అడిగినా నన్ను అడుగుతారా పనులు చేయకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు.

### ప్రజలు గమనిస్తున్నారు చూసుకోండి సర్పంచ్ అంటూ హెచ్చరిక

ఇకనుండి అయినా మా ముగ్గురి వార్డు సభ్యులను కలుపుకొని పోతారా అంటూ గ్రామపంచాయతీ సర్పంచ్ కు వాడు సభ్యుల నుండి ఓట్లు వేస్తేనే సర్పంచిగా ఎన్నికయ్యారని నల్గొండ జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించారంటే మీపై విశ్వాసం ప్రజలకు ఉన్నట్లా? లేనట్లా ?అర్థం చేసుకోవాలని అన్నారు.

మీ యొక్క నమ్మకం మీద మా యొక్క విశ్వాసం పట్ల మీకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలందరూ గమనిస్తున్నారని రెండు నెలల్లో మీకు ఎంత చెడ్డ పేరు వచ్చిందో మీకు తెలుసు ప్రజలందరికీ తెలుసు అన్నారు.

### సంత విషయంలో గతంలో అంతా గోల్మాల్

ప్రస్తుతం కొండమల్లేపల్లి సంత రేటెండర్ లో మూడు కోట్ల 80 లక్షల ఒక వెయ్యి వేలంపాటలో భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి టెండర్ లెక్కించుకున్నారని అతను ఎంత చెల్లించారో అడిగితే సమాధానం లేదని నాలుగు నెలలుగా కట్టాల్సిన 30 లక్షల ఇన్స్టాల్మెంట్ చెల్లించలేదని మాకు తెలిసిన సమాచారం ప్రకారం సొంతంగా డబ్బులు అతని బ్యాంక్ అకౌంట్ లో వేసుకున్నాడని మాకు తెలిసిందని ఆ ఆధారాలు తీస్తున్నామని అన్నారు గతంలో ఉన్న సంత కాంట్రాక్టర్ దొంగ చాలన్ చూయించి 50 లక్షల రూపాయలు గ్రామపంచాయతీ ప్రజలకు మోసం చేశారని అలాగే ఇది జరగకుండా మేము ప్రజల రక్షణ అడుగుతున్నామని ప్రజలు మమ్ములను నమ్ముకొని గెలిపించారని అందుకే సర్పంచ్ను సెక్రెటరీ నిలదీస్తున్నామని అందుకు సర్పంచ్ కు నచ్చక తమను వేధిస్తున్నారని అన్నారు.



# ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ అక్రమ రవాణాపై యాదాద్రి పోలీసుల భారీ ఆపరేషన్

## బీబీనగర్ పోలీసులు-ఎస్ ఓ టి సంయుక్త ఆపరేషన్‌లో నలుగురు నిందితుల అరెస్ట్

### రూ.54 కోట్ల విలువైన 27 కిలోల మెఫెడ్రోన్ స్వాధీనం




యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి-భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ గారి ఆదేశాల మేరకు, జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా బీబీనగర్ పోలీసులు మరియు ఎస్ ఓ టి యాదాద్రి-భువనగిరి పోలీసులు సంయుక్తంగా భారీ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో 27 కిలోల నిషేధిత మెఫెడ్రోన్ డ్రగ్‌ను, సుమారు రూ.54 కోట్ల విలువైన మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకుని, అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు.విశ్వసనీయ సమాచారం మేరకు 08.08.2026న కొండమడుగు గ్రామ శివారులో ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, వీఎ-49-జెఔ-1313 నంబర్ గల ఫార్చ్యూనర్ కారును పోలీసులు అడ్డుకుని తనిఖీ చేశారు. వాహనంలో 27 కిలోల మెఫెడ్రోన్‌తో పాటు డ్రగ్ తయారీలో ఉపయోగించే 40 కిలోల అసిటోన్ లిక్విడ్ గుర్తించి స్వాధీనం పరారీలో ఉన్న నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

### ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ మాట్లాడుతూ

యాదాద్రి-భువనగిరి జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా మరియు విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం మనందరి బాధ్యత. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలి. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారుఈ ఆపరేషన్ శ్రీ బి. శ్రీనివాస్ నాయుడు, ఎస్ డి పి ఓ--యాదాద్రి డివిజన్, ఇన్‌చార్జ్ భువనగిరి డివిజన్ వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగింది.ఆపరేషన్‌లో టి. ప్రవీణ్ బాబు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ ఓ టి యాదాద్రి-భువనగిరి, ఎం. ప్రభాకర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, శ్రీ ఎస్. కృష్ణయ్య, ఎన్. రమేష్, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు





### కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన- ఉప్పల లింగస్వామి- అనంత చంద్రశేఖర్ గౌడ్

మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి- రాజ్ గోపాల్ రెడ్డి గారినీ హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సుశీలమ్మ పౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, చండూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి సుశీలమ్మ పౌండేషన్ చైర్మన్ లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి సుశీలమ్మ పౌండేషన్ ద్వారా పేద ప్రజలకు సేవ చేయాలని కోరారు




### ఏకాదశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ.. స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 9

ఆదివారం భానువాసరే ఆషాడ మాసం శుక్ల పక్షం ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం సూర్య భగవానుని విశిష్టత: ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం. ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవానునికి భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, సహాయ కోశాధికారి గోపి-స్వాతి, సహా కార్యదర్శి భారతాల రాజసాగర్, వేముల రాజేష్, సత్యనారాయణ, ప్రవీణ్, హాసిని, యమున, రత్నాకర్, రోషిని, హాసిని, ప్రవీణ్ కుమార్, హాసిని, మండలోజు నాగభూషణం, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపాలకుల, భారతదేశం రక్షణకై జీయర్ స్వామి 70,వ శ్రీరామ హృదయ కలశ యాత్ర...

### కట్కాపూర్ సర్పంచ్ పడాల పూర్ణిమ తిరుపతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 9

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "శ్రీరామ హృదయ కలశ యాత్ర -- శ్రీరామ పాదయాత్ర" కట్కాపూర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. వికాస తరంగిణి బాధ్యులు, అర్ధకులు చిలుకమర్రి శ్యామ సుందరాచారి, మాలెపు ఆంజనేయాచార్య, చెరుకు మధు శర్మ, వేల్పుల స్వామి యాదవ్ కలశాన్ని, చిన్నజీయర్ స్వామివారి చిత్రపటాన్ని గ్రామ సర్పంచ్ పడాల పూర్ణిమ తిరుపతి, సల్లూరి తిరుపతి, న్యాయవాది మాదం మల్లేష్ యాదవ్ లకు అందజేశారు. సర్పంచ్, ప్రజాప్రతినిధులు, భక్తులు గ్రామపంచాయతీ నుండి ఆలయం వరకు శ్రీరామ హృదయ కలశం, చిన్న జీయర్ స్వామివారి చిత్రపటాన్ని "జై శ్రీరామ్" నామస్మరణలతో కలశాన్ని ఆలయానికి తీసుకెళ్లగా, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులచే శ్రీరామ అనిపించుకుంటూ అక్షింతలు కలశంలో వేయించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్, వికాస తరంగిణి బాధ్యులు మాట్లాడుతూ, జూలై 29 నుంచి అక్టోబర్ 26 వరకు 90 రోజులపాటు ప్రతి గ్రామంలో శ్రీరామ పాదయాత్ర, ఇంటింటి సత్సంగం, విష్ణుసహస్రనామ పారాయణం, శ్రీరామ నామ సంకీర్తనం నిర్వహించి ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యమన్నారు. దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, భారత్



విశ్వగురువుగా ఎదగాలని, ధర్మస్థాపన, ధర్మపాలకుల రక్షణతో పాటు దేశద్రోహ, తీవ్రవాద, విదేశీ శక్తుల కుట్రలు భగ్నం కావాలని ఈ యాత్ర సాగుతోందన్నారు. అనంతరం హైదరాబాద్‌లో జీయర్ స్వామివారి సప్తతి మహోత్సవాల్లో సాకేత శ్రీరాముడికి 1008 శ్రీరామ హృదయ కలశాలతో జరిగే మహాభిషేకంలో సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకం నర్సయ్య, న్యాయవాది మాదం మల్లేష్ యాదవ్, కొంగరి మల్లేశం, భారతపు కిషన్, పొనకంటి దేవయ్య, మాలెపు ఆంజనేయులు, సల్లూరి కవిత, సాగరిక, బొడ్డు లక్ష్మీ, అరిగెల మల్లవ్వ, గంగుల తిరుపతి యాదవ్, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, పిల్లలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



### ఇటిక్యాల లో ప్రపంచ ఆదివాస దినోత్సవం..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం రోజున గ్రామ నాయక్ పోడ్ సంఘం ఆధ్వర్యంలో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నిరటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివాసి జాతుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం గా నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఆత్మ చైర్మన్ కాట్పల్లి గంగారెడ్డి, వార్డు సభ్యులు బిచ్చల ధనంజయ్, నాయకులు, ఉత్కం సాయ గౌడ్, సామల వేణు, రాజేందర్ గౌడ్,ఏలేటి జలంధర్ రెడ్డి, మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్, కనపర్తి శ్రీనివాస్, గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, నాయక పోడ్ సంఘ అధ్యక్షులు గోపి ప్రసాద్, చుంచు రాజేందర్, బొమ్మెన ముత్తన్న, సంఘ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానం

### హిందువుల ఓట్ల కోసం కాంగ్రెస్ నాయకులు తహతహ.. బిజెపి రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్.

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 9

భారతీయ జనతా పార్టీ పెగడపెల్లి మండల శాఖ, ఓబిసి మోర్చా మండల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన మర్రిపెల్లి సత్యమ్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమం అనంతరం ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండుగ హిందువులందరూ ఘనంగా జరుపుకుంటున్నారని కానీ ప్రభుత్వం అరకొరగా సౌకర్యాలు ఏర్పాటు చేయడం దారుణమని అన్నారు.15% జనాభా కలిగిన ముస్లింల పండుగ రంజాన్ కు తెలంగాణ ప్రభుత్వం 33 కోట్లు కేటాయించిందని 80% ఉన్న హిందువుల బోనాల పండుగకు కేవలం 20 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని ముస్లింలకు రంజాన్ సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా ఇఫ్తార్ విందులు ఇచ్చినప్పుడు కనీసం హిందూ పండుగలకు హిందువులకు ఒక పండో, ఫలమో, ప్రసాదమో అయిన ఇచ్చారా అని లౌకికవాధం అంటే ఒక వర్గం మెప్పుకోసం ఓటు బ్యాంకు సంతుష్టికరణ కోసమేనా అంటూ విమర్శించారు. హిందువులను దూషిస్తూ, హిందూ దేవి దేవతలను కించపరుస్తూ తిని తాగే హిందువులకు ఎల్లమ్మ, పోచమ్మ, మారెమ్మ దేవతలని ఇద్దరు భార్యలు ఉన్న వారికి శివుడు, కృష్ణుడు లాంటివారని పెళ్లి కాని వారికి హనుమంతుడు లాంటి దేవతలు ఉన్నారని స్వయంగా ముఖ్యమంత్రి ఒక బహిరంగ సభలో మాట్లాడితే ఖండించలేని చేతగాని మంత్రులు, నాయకులు ఇవాళ అమ్మవారి బోనాల పండుగలో పాల్గొనడం సిగ్గుచేటని అన్నారు. హిందూ దేవాలయాల సొమ్మును హుండీల ద్వారా దోచుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం చర్చిలకు, మసీదులకు అధిక నిధులు కేటాయిస్తున్నప్పటికీ దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిధిలోకి హిందూ తీసుకురావడం లేదని సమన్యాయం అంటే ఇదేనా అని ఆగ్రహం




వ్యక్తం చేశారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ లు జైశ్రీరామ్ అంటే ఆకాశం మీద నుండి డబ్బులు రాలుతాయా అంటూ ప్రశ్నించి అయోధ్య నుండి వచ్చిన రాముడి అక్షింతలను రేషన్ బియ్యంతో పోల్చి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ నాయకులకు హిందువుల పండుగల్లో పాల్గొనే నైతిక హక్కు లేదని కేవలం హిందువుల ఓట్ల కోసమే తహతహలాడుతూ సెక్యులరిజం ముసుగులో హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కేవలం హిందువుల ఓట్ల కోసం బోనం ఎత్తుకున్నారే తప్ప హిందూ దేవి దేవతల పట్ల హిందూ ధర్మం పట్ల కాంగ్రెస్ నాయకులకు ఇలాంటి గౌరవం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు కొత్తూరి బాబు, కోట మల్లేశం ఓబీసీ మండలాధ్యక్షులు కూన కుమార్ బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కుల హరీష్ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు అజ్మీర ఇంద్ర నాయక్ తాడగొండ అంజన్న, కూన సాగర్,పెద్ది రాకేష్, నేదరి సాయి కృష్ణ, రాయుడు పాల్గొన్నారు...



### ఘనంగా ఆషాఢమాస గోరింటాకు--గాజుల పండుగ మహోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 9

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని కేశవనగర్ పద్మశాలి యువజన సంఘము ఆధ్వర్యంలో ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని మహిళల సాంప్రదాయానికి ప్రతీకగా నిర్వహించిన గోరింటాకు--గాజుల పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గోరింటాకు పెట్టుకుని, గాజులు ధరించి ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, పాటలు పాడుతూ, ఆట పాటలతో సందడి చేశారు. ఆషాఢమాసంలో గోరింటాకు పెట్టుకోవడం, గాజులు ధరించడం ఆనవాయితీగా వస్తోందని, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు ఎలిగేటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బొమ్మ కంటి నాగరాజ్, ప్రధాన కార్యదర్శి గంట్యాల ప్రవీణ్, కోశాధికారి మామిడాల మహేష్, ఆడెపు నర్సయ్య, కౌన్సిలర్ ఎలిగేటి లతీక అనిల్, వేముల మౌనిక రాము, మహిళలు, యువతులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. సాంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుతూ మహిళల ఐక్యతను చాటిన ఈ గోరింటాకు--గాజుల పండుగ అందరినీ ఆకట్టుకుంది.

# ప్రజా సమస్యల పరిష్కారంలో యువత ముందుండాలి

### యువతే కాంగ్రెస్ పార్టీకి బలం ..జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 9

ప్రజా సమస్యల పరిష్కారంలో యువత ముందుండాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్ అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో యువత క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ యువతకు ప్రాధాన్యతనిస్తూ రాజకీయాల్లో మంచి అవకాశాలు కల్పిస్తోందన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. యువతకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బలుసు సాయికుమార్, జగిత్యాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్నే భూమరెడ్డి, జగిత్యాల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొద్దుల శివ కుమార్, కో ఆప్షన్ ఇర్ఫాన్, రాయికల్ పట్టణ యూత్ నాయకులు కాశవేణి రాజేష్, పడిగేల నరసింహ, కొత్తపెల్లి అరవింద్, ఇప్ప శ్రీకాంత్, కటకం సాయి, నివాస్, అబ్బాస్, రమేష్, సంజీవ్, రాజేష్, యువజన కాంగ్రెస్



నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బోనమెత్తిన శంకర్‌పల్లి
## అట్టహాసంగా ఆదివారం గణేష్ నగర్ బోనాలు
### ఉదయం నుంచే పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

శంకర్‌పల్లి ఆగస్టు 09

వార్త మిర్రర్ శంకర్‌పల్లి మునిసిపల్ పరిధిలో పోచమ్మ అమ్మవారి బోనాల వేడుకలు ఉదయం నుంచి ఘనంగా కొనసాగాయి. ఆషాఢమాసం చివరి ఆదివారం రోజు కావడంతో పట్టణం అంతా అమ్మవారి బోనాలతో ప్రత్యేక శోభ సంతరించుకుంది. మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో కొలువైన పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ, భవాని, మహంకాళి తదితర అమ్మవార్ల ఆలయాలకు బోనాలు సమర్పించేందుకు భక్తులు ఉదయం నుంచే పోటెత్తారు. మహిళలు వేపాకులు, పసుపు, కుంకుమలతో అలంక రించిన బోనాలు నెత్తినపెట్టుకుని అమ్మవార్ల ఆలయాలకు బయలు దేరారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి బెల్లం సాకపోసి బోనం నైవేద్యంతో పాటు గాజులు, చీరెసారె సమర్పించి చల్లంగ చూడాలని వేడుకుంటున్నారు. పోతురాజుల విన్యాసాలు, డప్పుల దరువుల చప్పుళ్లతో ఎటు చూసినా పట్టణమంతా హోరెత్తింది. వివిధ పార్టీల నాయకులు అమ్మవార్లను దర్శించుకున్నారు.



## కట్ట మైసమ్మ, ముత్యాలమ్మ ఆలయంలో వల్లారపు శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 9: బోనాల పండుగ సందర్భంగా చిలకగూడలోని కట్ట మైసమ్మ, ముత్యాలమ్మ ఆలయంలో తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ సీతాఫలమండి డివిజన్ అధ్యక్షుడు జి.వి. కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ తెలుగు ప్రజలందరిపై అమ్మవార్ల కరుణ, ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలంతా సుఖశాంతులతో, సంతోషంగా జీవించేలా అమ్మవార్లు దీవించాలని కోరుకున్నట్లు చెప్పారు. అనంతరం సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ఆలయాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, చిరంజీవి రాజు, జగదీష్ గౌడ్, శేషిరెఖ, గరిగె ప్రవీణ్, దేవేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 9

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం రోజు నిర్వహించడం జరిగింది. గంప ఆనందం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా, చింత అశోక్ ప్రధాన కార్యదర్శి, అనంతల సంపత్ కోశాధికారిగా, పిఆర్ఓ చంద జనార్ధన్, కల్చరల్ సెక్రెటరీ బోలుసాని ఆంజనేయులు, కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మైలార పు లింబాద్రి, తెలంగాణ రాష్ట్ర మహాసభ కార్యదర్శి కొత్త సురేష్, జగిత్యాల జిల్లా మాజీ అధ్యక్షులు పుల్లూరీ సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్, రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హన్మండ్లు, మాజీ ఏఎంసీ ఎక్స్ చైర్మన్ గన్నే రాజిరెడ్డి, రాయికల్ మండలం ఆర్యవైశ్య అధ్యక్షులు ఎలగందుల వీరేశం, ఎలగందుల సత్యనారాయణ, కూరగాయల రవికుమార్, పిప్పరి జగన్మోహన్, చింత శివకుమార్, లింగ శ్రీనివాస్ పాల్గొన్నారు..

## ఆర్టీసీ బస్సు--బైక్ ఢీ.. యువకుడు మృతి



చందంపేట ఆగష్టు 09 వార్త మిర్రర్::::::ఆర్టీసీ బస్సు, పల్సర్ బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. చందంపేట మండలంపోగిళ్ల గ్రామానికి చెందిన వాయిలపల్లి వజ్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు..వారి చిన్న కుమారుడు శ్రీను (38) వ్యక్తిగత పనిమీద మల్లేపల్లికి వెళ్లి, తిరిగి పల్సర్ బైక్‌పై ఇంటికి వస్తుండగా గుంతల తండా--సర్కిల్ తండాల మధ్య తెల్లపలుగు గుట్ట వద్ద ఈ ప్రమాదం జరిగింది. అదే సమయంలో పాత కంబాలపల్లి నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు (టీఎస్ 05 జెడ్ 0170) ను డ్రైవర్ ఎం.డి. ఆలం అజాగ్రత్తగా, అతివేగంగా నడుపుతూ శ్రీను బైక్‌ను ఢీకొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో శ్రీను అక్కడికక్కడే మృతి చెందగా, బైక్ ధ్వంసమైంది. ఘటనపై చందంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు





నవాబు పేట్ ఆగస్టు 9 వార్త మిర్రర్ ముబారక్‌పూర్ గ్రామంలో బోనాల పండుగ వేడుకలు వైభవంగా జరిగాయి. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు పాల్గొని పండుగను విజయవంతం చేశారు. గ్రామ ప్రజలంతా కలిసికట్టుగా పాల్గొనడంతో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పండుగ కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి. బోనాల పండుగను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు మరియు గ్రామ ప్రజలందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల వేడుకలతో ముబారక్‌పూర్ గ్రామంలో పండుగ సందడి నెలకొంది.

# ఘనంగా గాంధారి మైసమ్మ ఆశాడ మాస బోనాల జాతర వేడుకలు

### -తరలివచ్చిన భక్తజన సందోహం
### -బోనం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు రాజా రమేష్ దంపతులు



వార్త మిర్రర్, మందమర్రి ఆగస్ట్ 9:

గాందారి మైసమ్మ ఆశాడ మాసం బోనాల జాతర వేడుకలు మండలంలోని బొక్కలగుట్ట జాతీయ రహదారి పక్కన గల గాందారి మైసమ్మ ఆలయంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు అదిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం, బోనం సమర్పించడంతో ఆలయం ప్రాంగణం భక్తజన సందోహంగా మారింది. శివసత్తుల పూనకాలతో, డప్పు చప్పుళ్ళ మోతలతో, నెత్తిన బోనాలు దరించి సాంప్రాదాయ నృత్యాల తో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం, బోనాలు సమర్పించి తమ భక్తి బావాన్ని చాటుకున్నారు. ఉదయం నుండి జరిగిన వేడుకల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ఆద్వర్యంలో బారి క్యూలైన్లు ఏర్పాటుతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బెల్లంపల్లి ఎసిపి కిరణ్కుమార్, మందమర్రి సిఐ పర్స రమేష్, రామకృష్ణాపూర్ ఎస్సై జి శ్రీదర్ ఆద్వర్యంలో సబ్ డివిజన్ పరిదిలోని పోలీసులతో బారి బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి పక్కనే ఆలయం ఉండటంతో భక్తుల తాకిడి అదికంగా ఉండగా జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా బారికేడ్లు, ట్రాఫిక్ కోన్లు ఏర్పాటు చేశారు.

### బోనమెత్తిన క్యాతనపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దంపతులు

గాందారి మైసమ్మ ఆశాడ మాసం బోనాల జాతరను పురస్కరించు కొని బిఆర్ఎస్ నాయకులు క్యాతనపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దంపతులు గొడిసెల సంధ్యారాణి- రాజా రమేష్ దంపతులు అమ్మవారికి బోనం సమర్పించారు. నెత్తిన బోనాలు దరించి సంప్రాదాయ నృత్యాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. బోనాలతో వచ్చిన చైర్పర్సన్ దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం నైవేద్యం సమర్పించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గం ఇంచార్జి రాజా రమేష్ మాట్లాడుతు అమ్మ వారికి బోనం సమర్పించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గం, రాష్ట్రంలోని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయం జాతీయ రహదారి పక్కన ఉండటంతో రహదారి విస్తరణ సందర్భంగా ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసిన ఘనత అప్పటి చెన్నూర్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ కే దక్కుతుంద న్నారు. బాల్క సుమన్ ముందు చూపుతో వ్యవహరించి ఫారెస్ట్, సింగరేణి అన్ని శాఖల అదికారుల సహకారంతో ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ఆలయం అబివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. జాతర సందర్భంగా బెల్లంపల్లి ఎసిపి కిరణ్కుమార్, డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బొక్కలగుట్ట సర్పంచ్ మాసు శ్రీనివాస్, మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంద తిరుమల రెడ్డి, క్యాతన పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వర్ణాల ఒద్నాల శ్రీనివాస్, క్యాతనపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్, కాంగేస్, బిజెపి నాయకులు అమ్మ వారిని దర్శించుకుని, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# 100 బోనాలతో వైభవంగా ఊరేగింపు

### ....25 ఏళ్లుగా బోనం సమర్పిస్తున్న కొన్నే ఇందిరమ్మ.. వెండి బోనంతో ప్రత్యేక ఆకర్షణ





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 9: బోనాల పండుగను పురస్కరించుకుని నాచారంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. 100 మంది మహిళలు బోనాలతో, 100 మంది శివసత్తులతో కలిసి ఉజ్జయిని మహాకాళి ఆలయానికి వైభవంగా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. గత 25 ఏళ్లుగా బోనం తీస్తూ అమ్మవారికి సమర్పిస్తున్న కొన్నే ఇందిరమ్మ ఈసారి ప్రత్యేకంగా వెండి బోనాన్ని సమర్పించారు. 25 ఏళ్లుగా కొనసాగుతున్న బోనాల సమర్పణలో భాగంగా ఈసారి 100 బోనాలతో నిర్వహించిన ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ఆమె తెలిపారు. ఒగ్గు పూజారులు మల్లంపల్లి చంద్రయ్య, మల్లేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. నాచారం మాంకాళమ్మ ఆలయంలో దుర్గామాత, శివుడు, వినాయకుడు, నల్లపోచమ్మ తదితర దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కొన్నే ఇందిరమ్మ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శోభ, శ్రీధర్, రేణుక, సంగీత, లావణ్య, సవిత, వెంకటవ్వ, లక్ష్మి, పాలకుర్తి వెంకటవ్వ, ప్రమీల, సరిత, అఖిల్, అనురాధ, ప్రకృతి, ఐలోని స్వర్ణలత, ఐలోని నరేష్, కొన్నే వెంకన్న, కొన్నే రాజ్‌కుమార్, కొన్నే మహేష్, చౌదుర్ హరీష్, చౌదుర్ మహేష్, పాలకుర్తి నర్సిరెడ్డి, నరసింహచారి, నాగరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగాల సాధనకు సిపిఐ పోరుబాట.

### -ప్రజాచైతన్య యాత్రలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 09

చౌటుప్పల్ పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ప్రజా చైతన్య యాత్రలో భాగంగా చౌటుప్పల్ లో జరిగిన యాత్రలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని,ఈ ప్రాంత వందలాది ఎకరాల వ్యవసాయ భూములు, పంటలు కాలుష్యం చేస్తున్నారని, త్రాగునీరు సైతం కలుషితం చేస్తున్నారని అన్ని రకాలుగా స్థానిక ప్రజలు నష్టపోతున్న ఈ ప్రాంత నిరుద్యోగులకు సాయి మాత్రం ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి యాజమాన్యాలకు ఎందుకు అంత పట్టింపు అని ఆయన అన్నారు, కనీస ప్రమాణాలు పాటించకుండా తమ ఇష్టానుసారంగా కంపెనీలను నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తూ, ఏదైనా ప్రమాదాలు జరిగితే బయటికి పొక్కకుండా లోలోపల రాయబారాలు నడుపుతూ అనేక మంది కార్మికుల కుటుంబాలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన పిసిబి అధికారులు నామమాత్రపు తనిఖీల పేరుతో పరిశ్రమల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని, ప్రభుత్వాలు కలగజేసుకుని ఈ ప్రాంతంలో ఉన్న యువత అభిప్రాయాలు తీసుకుని ఉద్యోగ అవకాశాల కోసం కృషి చేయాలని కోరారు. లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో భవిష్యత్తులో అన్ని గ్రామాల నుండి యువతను సమీకరించి కంపెనీలు ఎదుట ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడతామని హెచ్చరించారు. అదేవిధంగా దేశంలో యువతలో రోజురోజుకు పెరుగుతున్న అసంతృప్తి ఒక చారిత్రక ఉద్యమంగా రూపు దాల్చబోతుందని, యువతను నిర్లక్ష్యం చేసిన ఏ ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని, ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా తమ ఇష్టానుసారంగా పరిపాలన సాగిస్తామంటే గతంలోలా నేటి యువత సహించబోదని దానికి ఉదాహరణగా ఈ మధ్యకాలంలో ఢిల్లీలో జరిగిన ఉద్యమాన్ని పాలకపక్షాలు గుర్తుంచుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయాలని, అలా జరగకపోతే ప్రజలు రెండు మళ్లీ ఆలోచన చేయాల్సి వస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక సమిష్టి నిర్ణయంతో రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసల వస్తువుల ధరలను అరికట్టి పేద ప్రజల్ని ఆదుకోవాలని, చాలీచాలని వేతనంతో ఒక దినసరి కూలీ ఈరోజు జీవనం సాగించాలంటే పస్తులు ఉండే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు ఆలోచన చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, బచ్చనగోని గాలయ్య, టీఎస్ పిఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్,జిల్లా సమితి సభ్యులు దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, చిలివేరు అంజయ్య,సూర్వి నర్సింహా, కొండూరి వెంకటేష్, బూడిగపాక జగన్,చలం పాండురంగరావు,ముత్యాల అంజయ్య, పిల్లి శంకరయ్య ,ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్,టంగుటూరు రాములు, రొండి నర్సింహా, దాసరి అంజయ్య,రోషణగారి అంజయ్య, గుడ్డేటి బిక్షపతి, కుంటి పాపయ్య, మనోహర్ ఏఐటీయూసీ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు....

